
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 30 ఏప్రిల్ 2024 | 14పేజీలు


## దేశంలో రామ రాజ్యస్థాపన
# మోడీతోనే సాధ్యం

- జగిత్యాల రోహింగ్యాలకు అడ్డా
- కాంగ్రెస్ జీవన్ రెడ్డి హిందువుల వ్యతిరేఖి
- విశ్వ గురువు మోడీ మూడోసారి పి.ఏం చేయాలి
- కార్నర్ మీటింగ్ లో తాజా మాజీ ఎంపీ అరవింద్ సంచలన వ్యాఖ్యలు

సూర్య,రాయికల్

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి హిందువుల వ్యతిరేఖి అని,ముస్లింలకు పక్షపాతిగా ఉంటూ రోహింగ్యాలకు జగిత్యాలను అడ్డాగా చేశారని నిజామాబాద్ తాజా మాజీ ఎంపీ ధర్మపురి (మిగతా 2లో)



## ముగిసిన నామినేషన్ పర్వం..
# ఇక ప్రచారమే



- ముగిసిన నామినేషన్ ఉపసంహరణ
- అధికంగా స్వతంత్ర అభ్యర్థులు
- విస్తృత ప్రచారం చేయనున్న అభ్యర్థులు



సూర్య కరీంనగర్ ప్రతినిధి

లోకసభ ఎన్నికల నామినేషన్ పర్వం ముగిసింది. కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. కొందరు మినహా అందరూ బరిలో ఉన్నారు. ముఖ్యంగా రెండు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు అధికంగా ఉండడం విశేషం. ఇదిలా ఉండగా నామినేషన్ల పర్వం ముగియడంతో ప్రధాన పార్టీ అభ్యర్థులు విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ప్రజల్లో ప్రచారం చేస్తున్న వీరు నామినేషన్ ఘట్టం పూర్తవ డంతో పూర్తిగా ప్రచారంపై దృష్టి సారిస్తున్నారు. ఈ విధంగా వరుసగా ముఖ్యమంత్రి ,ప్రధాన ప్రతిపక్ష నేత, ప్రధానమంత్రి, ముఖ్యమైన నాయకుల సభలు, సమావేశాలు, రోడ్షోలు నిర్వహించి ప్రజలను ఆకట్టుకోవడానికి ప్రధాన పార్టీల అభ్యర్థులు కార్య చరణ ప్రకటిస్తున్నారు.







## ముని్సిపల్ కార్మికుల
# వేతన వెతలు

- సంవత్సరం గడుస్తున్న పెంచిన జీతం లేదు..
- ఇప్పటికి ఇవ్వని పీఆర్సీ బకాయిలు
- చాలిచాలని జీతంతో పస్తులు
- మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీస్..

సూర్య మెట్‌పల్లి:-

మెట్‌పల్లి మునిసిపాలిటీ తీరు నానాటికీ అధ్వానంగా మారుతుంది. లక్షలాది రూపాయలు పన్నుల రూపంలో వసూలు చేస్తున్నా సౌకర్యాల కల్పనలో, సిబ్బంది వేతనాల చెల్లింపులో చూపుతున్న నిర్లక్ష్యానికి అంతే లేకుండా పోయింది. మెట్‌పల్లి మున్సిపాలిటీకి ఆదర్శ మున్సిపాటిలీగా మంచిపేరు తెచ్చి పెట్టడంతో కార్మికుల పాత్ర ఘననీయమైంది. అలాంటి కార్మికులకు జీతాలు (మిగతా 6 లో)





## దొంగ బీఫారం ఇచ్చిన నీ అయ్యనడుగు..
# రాజేందర్ రావు ఎవరో చెప్తాడు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- కేటీఆర్ ఒక థర్డ్ గ్రేడ్ పర్సన్
- బీఆర్ఎస్ నేతలు అంతా వలస పక్షులు
- నా తండ్రి ఆశయ సాధనకు కృషి చేస్తా
- కరీంనగర్ ప్రజలంతా నా కుటుంబ సభ్యులు
- ఒకసారి ఆశీర్వదించి పార్లమెంటుకు పంపండి
- పార్లమెంట్ ప్రజానీకానికి వెలిచాల అభ్యర్థన

2 లో



## రిజర్వేషన్ల రద్దుపై ప్రమాణానికి సిద్ధమా?

- మీకు దమ్ముంటే దేవుడి ఎదుట ప్రమాణం చేద్దాం రండి
- డేట్, టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి
- నేను అవినీతిపరుడినైతేఅధికారంలో ఉంటూ ఏం పీకినట్లు?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు బండి సంజయ్ సవాల్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2 లో



# దేశంలో రామ రాజ్యస్థాపన మోడీతోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)



అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు.రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయగా మాజీ తాజా ఎంపీ అరవింద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి మాట్లాడుతు జగిత్యాలకు జీవన్ రెడ్డి ఏం చేయలేదు అని,తన రాజకీయ సుదీర్ఘ కాలంలో నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని రాయికల్ లో ప్రధానంగా అగ్నిమాపక కేంద్రం,డిగ్రీ కళాశాల, బస్టాండ్ వంటి సమస్యలు పరిష్కరించలేకపోయారని,భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే,ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం తాజా మాజీ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రాన్ని రోహింగ్యాలకు అడ్డాగా చేసిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి,ముస్లింలకు వంత పాడుతున్నాడని,కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన యూనిపామ్ సివిల్ కోడ్,తదితర బిల్లులకు మద్దతు పలక లేదని ఆయన అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రాన్ని పి ఎఫ్ ఐ లాంటి నిషేధిత సంస్థలకు అడ్డా కావడానికి ఇలాంటి నాయకులే కారణమని ఆయన ఆరోపించారు.రాజకీయ 40ఏళ్ల జీవిత కాలంలో జీవన్ రెడ్డి ప్రజలకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు.ఎన్నికలు ఉన్నంతకాలం హిందువులకు దగ్గరగా ఉన్నట్లు నటిస్తూ,ఎన్నికలు కాగానే రోహింగ్యాలకు,ముస్లింలకు అనుకూలంగా మాట్లాడుతాడని,హిందువులకు దేశ సభ్యత్వం అవసరం లేదు కానీ,ముస్లింలకు అవసరం ఉందని వ్యాఖ్యానించడం,హిందూ వ్యతిరేక ధోరణికి నిదర్శనం అన్నారు.జగిత్యాల జిల్లాలో మేము భోగ శ్రావణి ని నాయకురాలును చేశామని,70 సంవత్సరాల పైగా ఉన్న జీవన్ రెడ్డి నేను నిలబడాలి,రాజకీయం చేయాలనే విధానంతో కనీసం కుటుంబ సభ్యులను కూడా నాయకుడిగా తయారు చేయలేదని,ఇది తన నియంతృత్వ పోకడలకు నిదర్శనమని అన్నారు.మోడీ ప్రభుత్వం ఉచితంగా పేద ప్రజలందరికీ బియ్యాన్ని ఇస్తుందని,మహిళలకు సబ్సిడీ రుణాల ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్నదని,లక్షలాది మంది నిరుపేదలకు ఇల్లు కట్టించామని గత బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్ని ఇల్లు కట్టించారు ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి మేలు చేయలేదని,రైతులను అనగతొక్కిందని,నేను ఇచ్చిన మాట మేరకు పసుపు బోర్డు తీసుకొచ్చి,పసుపు పంట ధర అత్యధిక స్థాయికి తీసుకొచ్చామని,వ్యవసాయ సంబంధిత ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తామని, పసుపు,సుగంధ ద్రవ్యాలు,చెరుకు,బియ్యం, తదితర ఉత్పత్తి రంగాలకు చెందిన పరిశ్రమలు ఏర్పాటు చేసి,గల్ఫ్ వలసలను నివారిస్తామని, ఆయన అన్నారు.చక్కర ఫ్యాక్టరీ మూతపడడానికి కారణం జీవన్ రెడ్డి అని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీలు వేసి ప్రజలను మోసం చేస్తున్నదని, షుగర్ ఫ్యాక్టరీ విలువ నిబద్ధతతో పారదర్శకతతో తెలిపితే, కేంద్ర ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లో సుగర్ పరిశ్రమలను ప్రారంభిస్తామని, ఈ సవాలు స్వీకరించి,మాకు అప్పగించాలని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపిలోకి తొంగి చూస్తున్నారని, ఆయన చేరే అవకాశం ఉందని,వాళ్ళ పార్టీ నాయకులే అంటున్నా రని,ఎలాగో అధిక ఎంపీలు గెలిచే సత్తా పార్టీకి లేకపోవడంతో ఎన్నికల ఫలితాలు రాగానే ఆయన చేరిక ఉంటుందని ఆయన అన్నారు. 150 కోట్ల మంది భారతీయులకు కరోనా అంది ంచి ప్రపంచ దేశాలకు మన దేశం నుండి వ్యాక్సిన్ అందజేసి నరేంద్ర మోడీ విశ్వ గురువు గా మారారని ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేయడానికి ప్రజలందరూ కమలం పువ్వుకు ఓటు వేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి,జగిత్యాల జిల్లా అధ్య క్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, ఇండియన్ పీపుల్స్ ఫోరం దుబాయ్ అధ్యక్షులు జితేందర్ వైద్య,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి, రాయికల్ మండల అధ్యక్షులు అన్నవేని వేణు, రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, ఎంపీటీసీలు ఆకుల మహేష్,రాజనాల మధు, సింగిల్ విండో ఛైర్మన్లు ముత్యం రెడ్డి,మహిపాల్ రెడ్డి,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు తొగిటి లక్ష్మీనారాయణ, మంగళారపు లక్ష్మీనారాయణ, కురుమ మల్లారెడ్డి,జిల్లా పదాధికారులు,మండల పదాధికారులు ,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల రద్దుపై ప్రమాణానికి సిద్ధమా?

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొట్టిపారేశారు. ఓడిపోతారనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై ఒకే స్వరాన్ని విన్పిస్తూ ప్రజల్లో భయందోళనలను స్రష్టిస్తున్నా యని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయా నేతలకు సవాల్ విసిరారు "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం యధాతథంగా కొనసాగిస్తుంది. ఈ మాటకు మేం కట్టుబడి ఉన్నాం. ఇదే విషయంపై బీజేపీ పక్షాన నేను ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నా. మా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని కూడా ఒప్పించి తీసుకొస్తా.. డేట్, టైం, వేదిక మీరే ఫిక్స్ చేయండి. అదే సమయంలో రాజ్యాంగ స్పూర్తికి భిన్నమైన, సుప్రీం తీర్పుకు వ్యతిరేకమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రమాణం చేసే దమ్ము మీకుందా?"అని సీఎం, కేటీఆర్ లకు సవాల్ విసిరారు. రిజర్వేషన్ల రద్దు పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుమ్మక్కై ప్రజల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. బండి సంజయ్ అవినీతిపరు డంటూ కేటీఆర్, పొన్నం ప్రభాకర్ చేసిన ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. "నేను అవినీతికి పాల్పడితే ఇన్నాళ్లు అధికారంలో ఉన్నది మీరే కదా%?% నాపై ఎందుకు చర్యలు తీసుకోలే? ఎందుకు ఆధారాలు చూపలే. 10 ఏళ్లు అధికారంలో ఉండి ఏం పీకినవ్. మీ ఆస్తిపాస్తులపై, నా ఆస్తిపాస్తులపై విచారణకు సిద్ధమా? నేను రడీ అట్లాడే అవినీతి, ఆస్తులపై దేవుడి ముందు ప్రమాణం చేసేందుకు సిద్ధమా?.."అంటూ సవాల్ విసిరారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో వివిధ టీవీ ఛానళ్ల ప్రతినిధులు బండిసంజయ్ ను కలిసి రిజర్వేషన్ల రద్దు, హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తోందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను ప్రస్తావి ంచగా సంజయ్ పై విధంగా స్పందించారు. ఏమన్నారంటే తెలంగాణలో బీఆర్ఎస్ భూస్థాపితం కావడానికి ప్రధాన కారణం కేటీఆర్. జనం ఛీ కొట్టినా ఆయనకు అహంకారం తగ్గలేదు. కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నడు. అమెరికాలో చిప్పలు కడిగిన బతుకు నీది. మీ అయ్య లేకపోతే నిన్ను కుక్కలు కూడా దేఖవు. అమెరికాలో రబ్బరు చెప్పులు, ముడతల చొక్కతో తిరిగే నువ్వు మీ అయ్య టీఆర్ఎస్ పెడితే వచ్చి సిరిసిల్ల టిక్కెట్ పై పోటీ చేసి కేకే మహేందర్ రెడ్డి పొట్ట కొట్టిన నీచుడివి. అధికారంలో ఉంటూ కేటీఆర్ చేసి అవినీతి, అక్రమాల చిట్టాతోపాటు ఆయన భాగోతమంతా బయటకు తీస్తున్నా. త్వరలోనే ప్రజల ముందు పెడతానని అన్నారు.బండి సంజయ్ 5 ఏళ్లు గాలి తిరుగుళ్లు, గాలి మాటలు చెప్పుడు తప్ప ఏం తెలుసని అంటావా? మీ లెక్క గాలి మాటలు చెప్పి వేల కోట్లు దోచుకోవడం నాకు తెల్వదు. మీ చెల్లి లెక్క గాలి మాటలు చెప్పి పంజాబ్, ఢిల్లీలో లిక్కర్ దందాలు చేయడం తెల్వదనీ అన్నారు. అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోయి అల్లాడుతుంటే అధికారంలో ఉండి కేసీఆర్ నయాపైసా ఇయ్యకపోతే వాళ్ల దగ్గరకు పోయి అండగ నిలిచిన. రుణమాఫీ ఇయ్యకుంటే, వడ్లు కొనకపోతే రైతుల పక్షాన పోరాడిన నిరుద్యో గులకు ఉద్యోగాలియ్యకుండా రోడ్డునపడేస్తే వాళ్ల పక్షాన కొట్లాడి జైలుకు పోయిన. 317 జీవో సవరించాలని ఉద్యోగులు రోడ్డున పడితే వాళ్ల పక్షా ధర్నాలు చేసి జైలుకు పోయిన. ప్రజా సమస్యలపై ఐదేళ్లపాటు లాఠీదెబ్బలు తిన్న. వందల కేసులు పెట్టినా వెరవకుండా పోరాడిన. మీ ద్రుష్టిలో ఇవన్నీ గాలి తిరుగుళ్లా? ప్రజా సమస్యలను గాలికొదిలేసి, ప్రశ్నించిన వాళ్లను రాచిరంపాన పెట్టి మీరు మాత్రం విదేశాలకు వెళ్లి వేల కోట్లు దాచి పెట్టుకోవడమే మీ ద్రుష్టిలో మంచి తిరుగుళ్లా?.. సిగ్గుండాలే. జనం గద్దె దించి మీ కుటుంబాన్ని ఛీ కొట్టినా ఇంకా బుద్దిరాలే. జూన్ 4 తరువాత జనం బీఆర్ఎస్ పార్టీని పాతాళంలోకి తొక్కబోతున్నరు. అప్పుడైనా మీకు బుద్ధి రావాలని కోరుకుంటున్నానని అన్నారు.

# దొంగ బీఫారం ఇచ్చిన నీ అయ్యనడుగు..,రాజేందర్ రావు ఎవరో చెప్తాడు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

థర్డ్ గ్రేడ్, దొంగ కల్వకుంట్ల తారక రామారావు మీడియా ముఖంగా వెలిచాల రాజేందర్ రావు ఎవరు అని అడుగుతున్నాడు అంట.. నాతో ఖర్చు పెట్టించి, అవసరం ఉన్నంత వరకు నన్ను వెంట తిప్పుకొని, ఎన్నికల్లో పోటీ చేయమని అభ్యర్థించి, చివరకు దొంగ బీఫారం ఇచ్చిన నీ అయ్య కెసిఆర్ ని అడిగితే నేనెవరో చెబుతాడని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ గడ్డమీద పుట్టి, ఇక్కడే చదివి, ఇక్కడ జనాల మధ్య పెరిగిన నా గురించి అమెరికాలో బాత్రూంలు కడిగిన కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని, కరీంనగర్ లో కాల్ మోపితే స్థానిక ప్రజలు కేటీఆర్ కు బడిత పూజతో స్వాగతం పలుకుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కరీంనగర్ నగరంలోని మంచిర్యాల చౌరస్తా, భగత్ నగర్ చౌరస్తా, కాశ్మీర్ గడ్డ రైతు బజార్ ప్రాంతాల్లో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగ్ లలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తాను చిన్నతనం నుండి జగపతిరావు తనయుడుగా ఇక్కడ ప్రజలకు సుపరిచితుడునని, తన తండ్రి కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు ఇక్కడ ప్రజలతో తనకు సత్సంబంధాలు ఉన్నాయన్నారు. తన తండ్రి ఆశయ సాధన కోసం కృషి చేసేందుకే ఎంపీగా పోటీ చేస్తున్నానని, జగపతిరావు తనయుడుగా నీ ముందుకు వచ్చిన తనను హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలిసారి కరీంనగర్ ప్రకటిస్తున్న తనకు స్థానికుల నుండి వచ్చే ఆదరణ అమోఘమని, జీవితాంతం మీ ప్రేమను మర్చిపోనని, తన చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు కరీంనగర్ ప్రజల సేవకుడిగా పని చేస్తానని హామీ ఇచ్చారు. 35 ఏళ్ల క్రితం తన తండ్రి జగపతిరావు కట్టిన ట్యాంకుల నుండే నేటికీ కరీంనగర్ ప్రజల దాహార్తి తీరుతుందని గుర్తు చేశారు. కరీంనగర్ అభివృద్ధి పథంలో ఉంది కాబట్టే స్మార్ట్ సిటీ శాంక్షన్ అయిందని, దాన్ని తెచ్చింది నేనేనంటూ బోయినపల్లి వినోద్ సంకలు గుద్దుకుంటున్నారని విమర్శించారు. స్మార్ట్ సిటీ పేరుతో కేంద్ర నుంచి వచ్చిన నిధుల్లో బండి సంజయ్, వినోద్ లు 30% వాటాను దొబ్బి తిన్నారని ఆరోపించారు. దేవుడు బొమ్మ పెట్టుకుని ఓట్లు అడిగే బండి సంజయ్ తానే శ్రీరామున్ని అనే భ్రమలో ఉన్నారని, కానీ సంజయ్ కి బుద్ధి, సిగ్గు, చదువు, సంస్కారం ఏ ఒక్కటి లేవని ఎద్దేవా చేశారు. కాశ్మీర్ గడ్డ మార్కెట్లో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తన తండ్రి జగపతిరావు రెండు రోజులకొకసారి మార్కెట్కు వచ్చేవాడిని, వృద్ధుల వద్ద నుండి ఉన్న కూరగాయలు మొత్తం కొనుగోలు చేసి, ఇంటికి తీసుకొచ్చి వంట చేసి మళ్లీ వారికే భోజనం పంపించేవారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మార్కెట్లోని షెడ్యూల్ కూల్చి మిమ్మల్ని రోడ్డుకీడచ్చిందని, కానీ ఏ మొఖం పెట్టుకొని బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ మిమ్మల్ని ఓట్లు అడుగుతున్నాడో గ్రహించాలని కోరాడు. ఇక 25 కోట్ల ఎంపీల్యాడ్స్ నిధులలో కేవలం 5 కోట్లు మాత్రమే ఖర్చు చేసిన దద్దమ్మ బండి సంజయ్ అందులోంచి ఒక 15 కోట్లు మార్కెట్ భవన నిర్మాణానికి ఉపయోగించాల్సిందని, కనీసం ఆ సంస్కారం కూడా లేని చవట అని ఎద్దేవా చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు కమిషన్ల డబ్బుతో ఎన్నికల్లో గెలవాలని వినోద్ కుమార్ ప్రయత్నించారని, ఇక 2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా తన భార్య పుస్తెలు అమ్మి నామినేషన్ వేశానని ప్రకటించిన బండి సంజయ్ నేడు వందల కోట్లు ఎలా ఖర్చు పెడుతున్నాడని ఈ ఇద్దరి అవినీతిపరులను ఇంటికి పంపించే బాధ్యత ప్రజలపై ఉందని కోరారు. తన కుటుంబం మొదటినుంచి ఆర్థికంగా బలమైందని, ఎలాంటి చిన్న మచ్చ కూడా లేని తనను ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. తాను ఎంపీగా గెలిచిన నెలలోపే పనులు ప్రారంభించి మూడు నెలల్లో మార్కెట్ భవనాన్ని పూర్తి చేసి రైతులకు కానుకగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశాలలో సమన్వయ కమిటీ చైర్మన్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు నడిపెల్లి అశోక్ రావు, మహమ్మద్ ఆరిఫ్ లతోపాటు ఆయా డివిజన్లోకి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇన్చార్జులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అప్రమత్తంగా వ్యవహరించాలి..

**- ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి.. - ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి కంట్రోల్ రూమ్ పరిశీలన**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కంట్రోల్ రూమ్ సిబ్బంది 24/7 నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా ఆదేశించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్ పనితీరును నోడల్ అధికారి నాగార్జున నుంచి అడిగి తెలుసుకున్నారు. సీ విజిల్ యాప్ ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి.. ఎన్నింటిపై చర్యలు తీసుకున్నారు.. మొత్తం 128 ఫిర్యాదులు వచ్చాయని, 70 నిమిషాల్లో ఎఫ్ఎస్సీ టీమ్ లను పంపించి తగిన చర్యలు తీసుకున్నామని నోడల్ అధికారి వివరించారు. అదే విధంగా సువిధ ద్వారా 366 అనుమతుల కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు వచ్చాయని, 255 దరఖాస్తులకు అనుమతులు



ఇచ్చామని పేర్కొన్నారు. 1950 ద్వారా ఎన్ని కాల్స్ వచ్చాయి.. ఎన్నింటికి సమాధానం ఇచ్చారు.. అని పరిశీలకులు అడిగి తెలుసుకున్నారు. మొత్తం 700 కాల్సు రిసీవ్ చేసుకున్నామని, వాటికి సంబంధించిన అంశాలపై సమాధానం ఇచ్చామని, ఓటరు కార్డు, ఓటు హక్కు పై వివరాలను ఎప్పటికప్పుడు తెలుపుతున్నామని నోడల్ అధికారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికలు అయ్యేంతా వరకు కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏ సమయంలో నైనా ఏ కంప్లైంట్ వచ్చినా వెంటనే స్పందించాలని సూచించారు. ఈ మేరకు అధికారులకు సైతం సమాచారం అందించాలని పేర్కొన్నారు. సీ విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంట వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిం చవద్దని పేర్కొన్నారు. స్టాటిక్ సర్వైవ్ లైన్స్ టీమ్స్ పనితీరు.. చెక్పోస్టులు ఎన్ని ఏర్పాటు చేశారు.. తనిఖీలపై తగిన సమాచారాన్ని తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పలు అంశాలను ఎన్నికల పరిశీలకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, సిరిసిల్ల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి నాగార్జున పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థి తరుపున మాజీ కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్ ఇంటింటి ప్రచారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరంలోని 55వ డివిజన్ మంకమ్మతోట లో మాజీ కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తుందని అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఓటు వేసి గెలిపించినట్లైతే కేంద్రం నుండి అధిక నిధులు తెచ్చేందుకు కృషి చేస్తాడని తెలిపారు. కరీంనగర్ నగరంతోపాటు నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో 55 వ డివిజన్ అధ్యక్షుడు గడమల్ల శ్రీనివాస్ తోపాటు సముద్రాల బాబ్జీ, రాజ్ కుమార్, రమాకాంత్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వివిధ డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకుల సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం గాను ,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్ ఆకారపు భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు నగరానికి సంబంధించి 1,17, 18,19,20,21,59, డివిజన్లకు కార్పొరేటర్ గా పోటీ చేసిన వారితో పాటు డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకుల తో సమావేశం నిర్వహించి నారు. ఈ సందర్భంగా ఆకారపు భాస్కర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈరోజు నుండి విభేదాలు పక్కన పెట్టి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు ఉదయం ఆరు గంటల నుండి 11 గంటల వరకు, మరియు సాయంత్రం ఐదు గంటల నుండి ఎన్నికల కోడ్ ముగిసే వరకు మీ డివిజన్లో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ, చేతు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ వెలిచాలా రాజేందర్ రావు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించాలని అన్నారు.






## ఆరుగ్యారంటీలఅమల్లో కాంగ్రెస్ విఫలమైంది

**- నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్లహరి శంకర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆరుగ్యారంటీలఅమల్లో కాంగ్రెస్ విఫలమైందనీ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్లహరి శంకర్ అన్నారు. అభివృద్ధికి నిధులు తేలేని అసమర్ధ ఎంపీ బండి సంజయ్ అని విమర్శించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపిలకు కర్రు కాల్చి వాత పెట్టేందుకు కరీంనగర్ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కరీంనగర్లో బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ కు మద్దతుగా నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ డివిజన్ ల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ బిజెపిల వైఫల్యాన్ని ఎండ గడుతూ వినోద్ కుమార్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. నగరం లోని 37 వ డివిజన్ , 55 వ డివిజన్ లో నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మరోసారి అభివృద్ధికి పట్టం కట్టాలని బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ కే ఓటు వేసి బారి మెజార్టీ తో గెలిపించాలని కోరారు. వినోద్ కుమార్ తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమని కరీంనగర్ కు స్మార్ట్ సిటీ జాతీయ రహదారులు రైల్వే లైన్లు తెచ్చిన ఘనత వినోద్ కుమార్ దన్నారు. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ అధ్యక్షులు అరె రవి గౌడ్ 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మనగర్ లో గడప గడప కు బీజేపీ ప్రచారం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామం లో 145 146 147 బూత్ లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిం చిన బీజేపీ నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలంతా బీజేపి వెంట ఉన్నారాని తెలిపారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని ధీమ వ్యక్తం చేశారు. యావత్ ప్రపంచం భారతదేశం యొక్క అభివృద్ధి వైపే చూస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 145 146 147 బూత్ అధ్యక్షులు అధ్యక్షులు దుర్శేటి అజయ్ కుంట మల్ల ప్రేమ్చంద్ చెట్టి వివేక్, ఎలుక మురళి యువమోర్చా నాయకులు కూర శివారెడ్డి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు బూడిద అశోక్ బూడిద అక్షయ్ దుర్శేటి నరసింహ చారి దుర్శేటి నవీన్ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు బండి సంజయ్ అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కార్యకర్తలే బి.ఆర్.ఎస్ పార్టీకి వెన్నుముక....

**- మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మద్దెల రమేష్, తండ్రి మద్దెల కొమురయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించగా బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య సోమవారం మద్దెల రమేష్ కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. కొమురయ్య మృత్తి గల కారణాలను తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ.. కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. రమేష్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు, నాయకులు దొనపాటి కృష్ణారెడ్డి, ఎడెల్లి మల్లయ్య, వరుకోలు వెంకటయ్య,బొల్లి రవీందర్, దురిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మనగర్ లో రోడ్డు ప్రమాదం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్లో సోమవారం రోజున చొప్ప దండికి చెందిన నార్ల నాగరాజు కుటుంబ సభ్యులు హైదరాబాద్ నుండి కరీంనగర్ వస్తుండగా మహాత్మనగర్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర కారు డివైడర్కు డికొట్టింది. ఈ సంఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగలేదు.



## తెలంగాణ సంస్కృతిలో కుల దైవాలకు ప్రత్యేక స్థానం

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య చొప్పదండి**

తెలంగాణ సంస్కృతిలో కుల దైవాలకు ప్రత్యేక స్థానం ఉందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండల కేంద్రంలోని ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి పట్నాలలో మేడిపల్లి సత్యం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అమ్మ వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులసంఘాల ఆధ్వర్యంలో జరుపుకుంటున్న ఈ పండుగ ఐకమత్యాన్ని, భక్తి భావాన్ని చాటుతుందన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో చొప్పదండి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూమారెడ్డి,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల వెంకటేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,నాయకులు పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్,మండల కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలోవస్తువుల వితరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరాశ్ర ˇయుల ఆశ్రమంలో వారి యొక్క అవసరాల నిమిత్తం మమ్మ ల్ని సంప్రది ంచగా ఎండా కాలం సందర్భంగా ఇబ్బంది ఉంద నీ అడగడంతో కూలర్, ఫ్యాన్ గరే పెల్లి రాణి, పద్మ దాతల సహకారంతో ఇవ్వడం జరిగింది. అలాగే కోతి రాంపూర్ లో వేసవికాలం సందర్భంగా బాటసారులకు దాహం తీర్చే ఉద్దేశంతో చలివేంద్రంతోపాటు బాటసారిలకు మజ్జిగ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, విక్రమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులందరికీ ఉద్యోగ కల్పన కాంగ్రెస్ తోనే సాధ్యం...

**-పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

నిరుద్యోగులందరికీ ఉద్యోగ కల్పన కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండలంలోని నిమ్మనపల్లి, నిట్టూరు, తుర్కల మద్దికుంట, కాసులపల్లి, పాలితం, గోపయ్యపల్లి గ్రామాలలో గ్రామాల్లో పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని సోమవారం ఎమ్మెల్యే విజయరామనరావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు అన్యాయం చేసిన బీజేపీ , బి.ఆర్.ఎస్ పార్టీలను తరిమి కొట్టాలని అన్నారు. రైతులందరినీ అన్ని రకాలుగా కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని



భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను చిత్త శుద్ధితో అమలు చేసిందని తెలిపారు. నియోజకవర్గంలో పార్లమెంటు పరిధిలో గడ్డం వంశీ కృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరి కోరారు. మళ్ళీ తిరిగి సంతోష వంతమైన ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మే 13 వ తేదీన హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వారి నాయకులు ఇసుక, మట్టి మాఫియా చేసి ప్రజా సంపదను, రైతులను తాలు పేరిట అడ్డగోలుగా దోచుకున్నారని అన్నారు. కానీ మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తరుగు పేరిట నిలువు దోపిడీ అనేది లేకుండా, వడ్ల కటింగ్ లేకుండా రైతులందరికీ మేలు చేశామని తెలియజేశారు. బి.ఆర్.ఎస్ మరియు బిజెపి పార్టీల వారికి ప్రజలందరూ మే 13వ తేదిన ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బండారి రామ్మూర్తి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు ఎడెల్లి శంకర్ , సందన వేణి రాజేందర్, రవీ, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీలకు మహిళా చట్టాలపై అవగాహన....

**-జెండర్ స్పెషలిస్ట్ స్వప్న**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామంలో ఉపాది హామీ కూలీలకు మహిళా చట్టాలపై మహిళ సాధికారత కేంద్రం ఆద్వర్యంలో సోమవారం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అవగాహన కల్పించారు. భేటి బచావో, బేటీ పడావో గురించి, మహిళల హక్కులు, చట్టాలపై, అత్యవసర సమయంలో సంప్రదిం చవలసిన హెల్ప్ లైన్ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, లేబర్ కార్డు ప్రాధాన్యత, సుకన్య సమృద్ధి యోజన వంటి కేంద్ర రాష్ట్ర పథకాలపై, ప్రమాద భీమా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భోజన్నపేట గ్రామ పంచా యతీ కార్యదర్శి దివ్య, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సబ్బండ వర్గాలకు న్యాయం.

**- గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలని వినతి.**

**- కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకులు గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అంకంపల్లి, మడిపల్లి, మడిపల్లి కాలనీ, ఆషన్నపల్లి గ్రామాల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ఉపాధి కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు గ్యారెంటీలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేయాలని ఉపాధి కూలీలను కోరారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను ప్రారంభించిందే కాంగ్రెస్ పార్టీనీ గుర్తు చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. పంటలకు కనీస మద్దతు కల్పిస్తూ ప్రతి పేద కుటుంబ మహిళకు ఏట లక్ష రూపాయలు, 25 లక్షల వరకు క్యాష్ లెస్ వైద్యసాయం అందేలా హెల్త్ స్కీం నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వంలో 30 లక్షల కొలువుల భర్తీ చేయడం జరుగుతుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందని బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఐదు గ్యారెంటీ పథకాలు ప్రవేశపెట్టారని రాష్ట్రంలో ఏ విధంగా అయితే గ్యారెంటీలో అమలవుతున్నాయో కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ వస్తే అదే విధంగా రాహుల్ గాంధీ ఐదు గ్యారెంటీలో అమలు చేస్తారని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గాజులవేన సదయ్య నాయకులు ఆకుల చిరంజీవి, కొత్తూరి మొండయ్య, కొక్కుల శంకర్, గోవర్ధన్, రాయమల్లు, మల్లయ్య, సంపత్ , గాజులమోహన్, శ్రీనివాస్, బుర్ర రాజేశం, పిట్టల సురేష్ ,గాజుల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ కోసం పార్లమెంటులో గొంతెత్తే అవకాశం ఇవ్వండి

**-ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటా... -కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయండి**

**-బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ ప్రజల కోసం పార్లమెంటులో గొంతెత్తే అవకాశం తనకు కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి ఎన్టీపీసీ ప్రాంతానికి చెందిన వ్యాపారస్తులను కలుసుకొని రాబోయే ఎన్నికల్లో తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఒక ప్రైవేటు గార్డెన్స్ లో జరిగిన సమావేశంలో ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులు కాపాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అనే వాస్తవ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఒంటపట్టించుకొని సింగరేణి కార్మికుల గొంతుకై, సామాన్య ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉంటానని తెలిపారు. తాను విజయాలకు ఎప్పుడూ కూడా పొంగి పోలేదని, అపజయాలకు కృంగిపోనని ఇదే తీరుగా తన ప్రస్థానం కొనసాగుతుందని వివరించారు. భవిష్యత్తులోనూ కార్మికులు, సామాన్య ప్రజల సమస్యలపై మాట్లాడడం.. కొట్లాడడం జరుగుతుందని చెప్పారు. సింగరేణి కార్మికుల హక్కులు సదుపాయాల కోసం పోరాడిన తాను రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 40 ఏళ్ల క్రితం ఉన్న గుండాలు, దాదాలు, వస్తాదుల భరతం పట్టిన తనను ఇదివరకే ఎమ్మెల్యేగా ఆశీర్వదించిన మీరు ఇప్పుడు ఎంపీగా కూడా ఆశీర్వదించాలని కొప్పుల ఈశ్వర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలతో దొంగ ప్రచారాలు చేస్తూ కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని మళ్లీ ఓడించేందుకు కుట్రలు చేస్తుందని ఆ కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మే 3న బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రోడ్ షో



నిర్వహించడం జరుగుతుందని, పెద్ద ఎత్తున ప్రజలు, కార్మికులు, రైతులు రోడ్ షోకు తరలిరావాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, సీనియర్ నాయకులు పిటి.స్వామి, నడిపెల్లి మురళీధర్ రావు, రమణారెడ్డి కార్పొరేటర్ లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, బాదే అంజలి, నాయకులు బొడ్డు రవీందర్, మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, శంకర్ గౌడ్, జక్కుల తిరుపతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, అచ్చే వేణు, సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న శ్రీధర్ బాబు

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్**

**సూర్య ముత్తారం**

మచ్చుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ పత్రిక ముఖంగా మాట్లాడుతూ శ్రీధర్ బాబు గెలిచిన వంద రోజుల్లోపే ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. మచ్చుపేట లో నూతనంగా బగుళ్ళ సిసి రోడ్డును ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోనే రెండు కోట్ల నిధులతో సీసీ రోడ్డును వేయించిన ఘనత శ్రీధర్ బాబు గారిదే... టీవీ ఉన్నది కదా అని గోడకు తగిలేసి మైక్ ఉన్నది కదా అని జేబుకు పెట్టుకొని నోరు ఉన్నది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన బీఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి. మచ్చుపేట గ్రామం, బగుళ్ళ దేవస్థానం అభివృద్ధి అనేది ఎవరితో సాధ్యమైంది అనేది బహిరంగ చర్చకు మేము సిద్ధం. నీకు దమ్ము, ధైర్యం ఉంటే బహిరంగ



చర్చకు సిద్ధమా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాలు విసిరారు. మా నాయకులు శ్రీధర్ బాబు అభి వృద్ధి లక్ష్యంగా తన కార్యక్రమాలు చేస్తూ ఉంటే అభివృద్ధిని ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు మా నాయకుని పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని మచ్చుపేట కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నాం. కమాన్ కట్టి అభివృద్ధి అంటే రెండు కోట్లతో సీసీ రోడ్డు వేసిన దాన్ని ఏమంటారో తెలుపాలన్నారు. మీ నాయకుడు పుట్ట మధుకర్ అధికారంలో ఉన్నప్పుడు బగుళ్ళ గుట్టకి వచ్చి గ్రామ ప్రజలు అక్కడునటువంటి స్థానికులు దీనిని అభివృద్ధి చేయాలని కోరితే మీ నాయకుడు పుట్ట మధుకర్ ఏమన్నాడంటే ప్రభుత్వం దగ్గర నిధులులేవు మీరే తల ఇన్ని వేసుకొని బగుళ్ల దేవస్థానాన్ని అభివృద్ధి చేసుకోండి అంతే తప్ప ఏం చేసేది లేదు అని అనడం జరిగింది ఇది నిజ%శ% కాదా తెలుసు కోకి అని నిలదీశారు. ఎవరి హయాంలో అభివ ృద్ధి జరిగిందో చర్చకు రావాలని సవాలు విసిరిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ముత్తా రం మండల మహిళా అధ్యక్షురాలు గోవిందల పద్మా ఆనంద్, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, మాజీ ఎంపీపీ గొర్ల రాజయ్య, మాజీ సర్పంచ్ మెదగోని సతీష్, మాజీ వార్డ్ సభ్యులు దొంతుల రాకేష్, యూత్ అధ్యక్షులు కలవేన దేవరాజ్, సీనియర్ నాయకులు గుండె రాజేశం, బక్కతట్ల రామ్మూర్తి, బొడ్డు రవీందర్, గొర్ల స్వామి, కిలిషెట్టి తిరుపతి, చిలువేరి లక్ష్మణ్, మద్ది రవి, దుండే రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల వేతన వెతలు

రాకపోవడం తో తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ కార్మికులు సమ్మె నోటీస్ ఇచ్చిన నేపథ్యంలో మున్సిపల్ సిబ్బంది విషయంలో అవకతవకలు ఒక్కొక్కటి బయటపడుతున్నాయి. ప్రతి నెల పన్నుల రూపంలో లక్షలాది రూపాయల ఆదాయాన్ని పొందుతున్న మున్సిపాలిటీ. సమయానికి చిరుద్యోగుల జీతాలు కూడా చెల్లించడం లేదన్న విషయం పలు అనుమానాలకు తావిస్తోంది. గత ఆర్థిక సంవత్సరం ముగిసే సరికి సుమారు రెండు కోట్ల రూపాయల ఆదాయం వచ్చినట్లు సమాచారం. ఇంత ఉన్నా నిధులు ఎక్కడికి వెళుతున్నాయని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. వేతనాలు, సౌకర్యాలు అందక వచ్చే మే నెల ఐదవ తేదీ నుండి సమ్మె చేపట్టేందుకు మున్సిపల్ సిబ్బంది సిద్ధమవుతున్నారు. మునిసిపాలిటీ లో శానిటరీ విభాగంలో సుమారు 2 వందల మంది పని చేస్తున్నారు. వీరిలో అత్యధికులు తాత్కాలిక కార్మికులు. అసలే అంతంత మాత్రం ఉన్న వేతనాలు సమయానికి చెల్లించటం లేదు. ఇదిలా ఉండగా ఇంకా దాదాపు 142 మందికి సుమారు ఒక్కొక్కరికి 21 వేల రూపాయలు పీఆర్సీ బకాయిలు, గత ప్రభుత్వం సీఎం కేసీఆర్ మేడే కానుకగా కార్మికులకు పెంచిన జీతం 2 వందల మందికి చెల్లించాల్సి ఉంది. వేతనాల బిల్లులో ప్రతి నెలా ప్రావిడెంట్ ఫండ్ తగ్గిస్తున్నారు. పీఎఫ్. ఈఎస్ఐలకు సంబంధించిన వివరాల్లో చాలా మంది కార్మికులకు సంబంధించిన వివరాలు తప్పులు నమోదు చేశారని కార్మికులు చెబుతున్నారు. ప్రధానంగా ఇంటి పేరు, తండ్రి పేరువంటివి తప్పులు నమోదు చేయటం మూలంగా సరిదిద్దాలని కోరితే కరీంనగర్ వెళ్లాలని చెబుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా అధికారుల ఛాంబర్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, వేతనాల చెల్లింపులో జాప్యం చేస్తున్నకారణంగా తమ కుటుంబ సభ్యులు ప్రతి రోజు పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కార్మికుల సమ్మె నోటీస్...

మున్సిపల్ కార్మికులకు మే ఐదవ తేదీ లోగా జీతాలు, పి అర్ సి బకాయిలు, గత ప్రభుత్వం పెంచిన జీతం ఇవ్వాలని లేని పక్షంలో జూన్ ఐదవ తేదీ నుండి సమ్మె చేపడుతామని మున్సిపల్ కమిషనర్ మోహన్ కు సోమవారం సమ్మె నోటీస్ అందజేశారు.

### కార్మికుల పట్ల చిన్న చూపు..



**బర్ల లక్ష్మణ్ కార్మిక నాయకుడు**

పారిశుధ్య కార్మికులు పట్టణంలో చేస్తున్న పారిశుధ్య పనుల వలన పట్టణ మున్సిపల్ శ్వచ్ఛ సర్వేక్షన్ లో ముందుందని. అలాంటి మా కార్మికులకు సమయానికి జీతాలు ఇవ్వడం లేదు, గత సంవత్సరం లో పెంచిన జీతం ఇప్పటికీ ఇవ్వలేదు, పిఆర్సి బకాయిలు చెల్లించలేదు. కార్మికుల పట్ల అధికారులకు చిన్న చూపు ఉన్నది..

### సమ్మె చేస్తేనే జీతాలు...



**లంక శ్రీకాంత్ కార్మిక సంఘం నాయకుడు..**

మెట్‌పల్లి మున్సిపల్ లో తాత్కాలిక ఉద్యోగులకు, కార్మికులకు జీతాలు సమయానికి అందించడం లేదు కార్మికులను అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రతి సారి కార్మికులు సమ్మె చేస్తే తప్ప జీతాలు ఇవ్వడం లేదు..గత ముఖ్యమంత్రి పెంచిన జీతాలు, పెండింగ్ పీఆర్సీ ఇవ్వలేదు.



## సీఎం సభను విజయవంతం చేయండి

**సూర్య జమ్మికుంట**

కరీంనగర్ పార్లమెంట్ ఎలక్షన్ల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం పాల్గొంటున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని జమ్మికుంట కాంగ్రెస్ కౌన్సిలర్లు కోరారు మంత్రి పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయ కత్వం అందరూ కలిసి పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు జమ్మికుంట పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గ్రౌండ్లో జరిగే భారీ బహిరంగ సభ జమ్మికుంట పట్టణంతో పాటు హుజరాబాద్ నియోజకవర్గం నుండి ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు సమావేశంలో పొనగంటి మల్లయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి కౌన్సిలర్లు బొంగోని వీరన్న. మారేపల్లి బిక్షపతి. మేడిపల్లి రవీందర్. ఎలగందుల సరూప శ్రీహరి. పొన్నగంటి సారంగం. పొన్నగంటి రామ్మూర్తి. బిట్ల కళావతి మోహన్. కుతాడి రాజయ్య. దేశిని రాధా సదానందం. గుల్లి పులమ్మ మొగిలి. రవికంటి రాజు. పాల్గొన్నారు.

## కొత్తపెల్లి మండల సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం ఎన్నిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కొత్తపల్లి మండలం చింతకుంట ఎల్లమ్మ గుడి వద్ద సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో కొత్తపెల్లి మండల అధ్యక్షుని కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా పెరుమండ్ల ఆంజనేయులు గౌడ్ ఉపాధ్య క్షులుగా ఆరె పరుశురాం గౌడ్,బొమ్మ తిరుపతి గౌడ్,ప్రధాన కార్యదర్శిగా తీగల రాజు గౌడ్,కార్యవర్గ సభ్యులుగా కాసారపు శ్రీనివాస్ గౌడ్, పురుషోత్తం శ్రీనివాస్ గౌడ్, దుర్గం మల్లేశం గౌడ్ ,బుర్ర శంకర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల కమిటీని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఈ కమిటీ పని చేయాలని రాబోయే కాలంలో గీత కార్మికులకు రావలసిన సంక్షేమ పథకాలు ప్రతి గీత కుటుంబానికి అందే విధంగా కృషి చేయాలని ఆయన తెలిపారు. బాధ్యతతో గీత కార్మికుల సమస్యల పరిష్కారం చేసే విధంగా ముందుకు సాగాలన్నారు. ప్రతి గ్రామంలో ఈతవనం పెంచుకొనుటకై ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పంజాల స్వామి గౌడ్,పెరమండ్ల వేణుగోపాల్ గౌడ్ ఇతర గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై పనిచేయాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ ని భారీ మెజరిటీతో గెలుపు కోసం కార్యకర్తలు అందరూ కష్టపడి పనిచేసి ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేయాలని కోరారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల కంటే గ్రామాల్లో అత్యధిక ఓట్లు సాధించే దిశగా కలిసికట్టుగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించాలని కార్యకర్తలకు సూచించారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో సాయంత్రం 6 గంటలకు నిర్వహించే పార్లమెంటు ఎన్నికల ప్రచారానికి పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తో పాటు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొంటారని, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో నాయకులు చేతి ధర్మయ్య, రావి సదానందం, ఈద సత్యనారాయణ రెడ్డి, తులా మనోహర్ రావు, బంగారు రమేష్, అల్లం దేవేందర్, బాలే సమ్మయ్య, పులి ఇంద్రకరణ్ రెడ్డి, పోచాల సదానందం, సబ్బని రాజమల్లు, మొగిలి సదానందం, అరెల్లి రమేష్, రానవేన శ్రీనివాస్, శివరామకృష్ణ తో పాటు మండల కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## బోరింగ్ , పైప్ లైన్ మరమ్మతులను పరిశీలన..

**సూర్య -పెద్దపెల్లి రూరల్**



మండలంలోని రాగినేడు కురుమ పల్లి పాలితం గ్రామాల్లో ఆపరేషన్ మెయింటెనెన్స్ నిధుల నుండి పూర్తయినబోరింగ్ ,పైప్ లైన్ మరమ్మతులను మిషన్ భగీరథ ఇంట్రా ఈ ఈ శ్రీనివాస్ ఎంపీ ఓ సుదర్శన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మిషన్ భగీరథ నీళ్లు రోజుకు ఎన్ని గంటలు వస్తున్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## పెద్దమ్మ తల్లి పట్నాలలో పాల్గొన్న బండి సంజయ్

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల కేంద్రంలోని ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి పట్నాల లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ బిజెపి శ్రేణు లతో కలిసి పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ముందుగా దేవాలయానికి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ కి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బినవెని వెంకటేశం, పిట్టల వెంకటేష్, బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, చేపూరి సత్యనారాయణ, పెరుక శ్రావణ్, రాజన్నల రాజు, మంద శ్రీరామ్, మంద అంజయ్య ,చిల్ల శ్రావణ్ ఎలిగేటి వికాస్, ఉతర్ల సందీప్, చల్ల అనూష్, జీట్ట కుమార్, తాడురి రామక్రిష్ణ, సమరసింహారెడ్డి రెడ్డి,సుధాకర్, గుండేటి శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ విద్యను 30 మందికి ఉచితంగా అందిస్తున్న సదిశ స్వచ్ఛంద సంస్థ

**సూర్య, చొప్పదండి**

సదిశ స్వచ్ఛంద సంస్తా వారు గత సంవత్సరం డిసెంబర్ నెలలో 10వ తరగతి విద్యార్థులకు మాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.అంధులో నుండీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 30 మంది విద్యార్థులను సెలెక్ట్ చేశారు .వారికి ఇంటర్ 2 సంవత్సరాలు విద్యా, హాస్టల్ వసతి ని సదిశ సంస్థ వారు పూర్తిగ ఉచితము అందిస్తున్నారు.ఎంపిక చేయబడిన విద్యార్థులను సోమవారం శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ కరీంనగర్ లో చేర్పించినట్లు సదిశ డైరెక్టర్ ద్యావ నవీన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ జగన్ మోహన్ రెడ్డి,కళాశాల ఏజిఎం శ్రీనివాస్ పాలుగొన్నారు. కాగా ఎంపికైన విద్యార్థులను సదిశ ఫౌండేషన్ వారు అభిందందించారు.

## బడుగు, బలహీన వర్గాల బ్రతుకులు మారాలంటే పేద బిడ్డని నన్ను ఎంపీ గా గెలిపించండి

**- పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్**

**సూర్య మంథని**

మంథని మండలం గుంజపడుగు గ్రామం లో ఉపాధి హామీ కూలీలను పెద్దపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ , జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి , కలసి వారి సమస్య లను అడిగి తెలుసుకోని గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీ, రోడ్ లు, గ్రామ పంచాయతీ భవనాలు, మరుగుదొడ్లు, స్మశాన వాటికలు, పల్లె పకృతి వనాలు, అన్ని కేంద్ర ప్రభుత్వ నిదులే అని, గ్రామాలు మరింతగా అభివృద్ధి చెందాలంటే మోడీ ప్రభుత్వం మళ్ళీ రావాలి, రాష్ట్ర ప్రభుత్వం దొంగ హామీలతో అధికారం లోకి వచ్చింది, 100 రోజులు దాటినా ఇచ్చిన హామీలు పూర్తి స్థాయి లో అమలు చేయలేదని, దేశం కోసం, ధర్మం కోసం బీజేపీ కి ఓటు వేయండి, బీజేపీ పార్టీతోనే దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ గారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల బ్రతుకులు మారాలంటే, సముచిత స్థానం దక్కలంటే బీజేపీ ప్రభుత్వం మళ్ళీ రావాలని, పేద కుటుంబ నుండి వచ్చిన నన్నుగెలిపించండని, ధనవంతుల, కుటుంబ రాజకీయాలకు చరమగీతం పాడాలి, బీజేపీ అధికారం లోకి రాకుండా కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసిన అంతిమ విజయం మనదే అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు కాసిపేట శివాజీ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బండి దేవేందర్, మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ ,జిల్లా సీనియర్ నాయకులు చిదురాళ్ల మధుకర్ రెడ్డి, నరమల్ల కృష్ణ, మండల నాయకులు రేపాక శంకర్, ఎల్కా సదానందం, బొసెల్లి మౌనిక, విష్ణువర్ధన్, తిరుపతి ,సదానందం, కొమురయ్య ,శంకర్, మల్లేశ్, మల్లయ్య పాల్గొన్నారు.



## ప్రశ్నించే గొంతుక వినోదాన్ననే గెలిపించుకుందాం

**సూర్య తంగళ్లపల్లి**

పని చేసే వినోద్ కుమార్ అన్ననే ఎంపి కావాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లాల ప్రజలు కోరుకుంటున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు. సోమవారం బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో తంగళ్ళపల్లిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రవి గౌడ్ మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బోయినపల్లి వినోద్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెన్నంటి ఉండి కీలక పాత్ర పోషించిన వ్యక్తి వినోద్ కుమార్ అని 2014 లో కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా గెలిచి



జిల్లాలో అనేకమైన అభివృద్ధి పనులు చేశారని అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీగా,కొత్తపల్లి నుండి మనోహరాబాద్ రైల్వే లైన్ ను,జాతీయ రహదారులను విస్తరింపు చేయడానికి, కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం కొరకు 330 ఎకరాల గవర్నమెంట్ భూములను దేవాలయానికి అప్పచెప్పడం జరిగిందని అన్నారు.కరీంనగర్ నియోజక వర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత వినోదన్నకే దక్కుతుందని అన్నారు.పార్లమెంటులో తెలంగాణ తరుపున ప్రశ్నించే గొంతుక వినోదన్ననే అని,ఎంపీ బండి సంజయ్ గెలిచి ఈ ఐదు సంవత్సరాలు కరీంనగర్ కి చేసిందేమీలేదని అన్నారు.సిరిసిల్ల నేతన్నలకు, వేములవాడ రాజన్న దేవాలయానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాని వ్యక్తి బండి సంజయ్ కి ఎందుకు ఓట్లు వేయాలని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు,యువత, మహిళలు టిఆర్ఎస్ వెంటె ఉన్నారని,భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని తంగళ్ళపల్లి మండల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,నవీన్,గౌరు రాకేష్,కొడం వెంకటేష్,ఒగ్గు అరవింద్, రోహిత్,నవీన్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బండి సంజయ్

**సూర్య బోయినపల్లి**

భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖమండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించి,ఎన్నకల ప్రచారం లో భాగంగా శనివారం రోజున బోయిన పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభ లో కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావ్ మాట్లాడుతూ బండి సంజయ్ ఏమి చేసినాడు అని అడుగుతావా బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ లో అనేక నిధులు తీసుకొని వచ్చిన ఘనత, తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి, తెలంగాణ ప్రజల కోసం ఉద్యమం చేసిన గొప్ప వ్యక్తి,బండి సంజయ్ కుమార్ ది అలాంటి వ్యక్తి ని ఏమిచేసినావు అని అడుగుతావా, ముందు నువ్వు ఏమి చేసినవు, ఉద్యమం చేసినావా, ప్రజలకు ఏమైనా పని చేసినవా, ఇంతకు ముందు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా ఉన్న పొన్నం ప్రభాకర్ ప్రజలకు ఏం చేసినావో చెప్పాలి,బండి సంజయ్ కుమార్ తెలంగాణ ప్రజల కోసం కరీంనగర్ పార్లమెంట్ ప్రజల కోసం అనేక విధులుగా పోరాటం చేస్తే తెలం గాణలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం 100 కేసులు నమోదు చేయడం జరిగినది 10 సార్లు జైలు కూడా వెళ్లడం జరిగినది,అలాంటి వ్యక్తి గురించి మీరు మాట్లాడితే ఖబర్దార్ బీజేపీ కార్యకర్తలు ఊరుకునేది లేదని అన్నారు, ఈ కార్యక్రమంలో జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, రాజురి కిరణ్,జంగిడి తిరుపతి, మంద రవి, నక్క అంజి, నక్క సాయి కృష్ణ,కళ్యాణ ఆనీల్ పాల్గొన్నారు.

## కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో ఘనంగా "గ్రాడ్యుయేషన్ డే" వేడుకలు

**- కరస్పాండెంట్ : నరాల దేవేందర్**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో ఐదవ తరగతి పూర్తి చేసి 6వ తరగతి కి ప్రమోట్ అయిన విద్యార్థులకు సోమవారం ఘనంగా "గ్రాడ్యుయేషన్ డే" వేడుకలు నిర్వహించారు.అలాగే 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులు,మెడల్స్, సర్టిఫికెట్లను కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసుపియా చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల ప్రసంగాలతో, నృత్యాలతో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్, డైరెక్టర్ ఫసి, ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం అనంతపల్లె గ్రామంలో ని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీని వాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ శ్రీ సీతా రాముల వారి కళ్యాణ వేడుకల్లో పాల్గొ నడం అదృష్టం అన్నారు. గ్రామస్తులు అందరూ కలసి స్వామీ వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మన హైందవ సంస్కృతి అనుసరించి మన తాత ముత్తాతల నుండి గ్రామాల్లో దేవాలయాలు నిర్మిస్తూ స్వామివారిని దర్శించుకుంటూ కళ్యాణ మహోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. శ్రీ సీతారాముల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉంటూ, ఎలాంటి కీడు లేకుండా అందరూ బాగుండా లన్నారు.. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, మాజీ జడ్పీటీసీ పొద్దు పొడుపు లింగారెడ్డి,బొజ్జ మల్లేష్, ధర్మపురి శ్రీనివాస్, రాజు, హరీష్, అనిల్,గుంటుక అనిల్, చిన్నవెంకటేశం, రాజయ్య, మల్లేశం పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 200 మంది మహిళలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల సిరిసిల్ల ప్రాంతం అన్ని రంగాలలో నిర్లక్ష్యానికి గురైందని, వనరుల దోపిడి ఎదేచ్ఛగా సాగిందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్రెడ్డి అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 36వ వార్డు వెంకంపేట కు చెందిన 200 మంది ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు.సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వీరంతా కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల సిరిసిల్ల ప్రాంతం అన్ని రంగాలలో వెనుకబడి పోయిందని అన్నారు.డలాస్ చేస్తానన్న సిరిసిల్లను కేటీఆర్ కల్లాస్ చేశారని, ల్యాండ్ మాఫియా,సాండ్ మాఫియా యదేచ్ఛగా కొనసాగిందని ఇక్కడి వనరులు పూర్తిగా విధ్వంసం అయ్యాయని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నాటి నుండి నేటి వరకు పనిచేస్తుందని అలాంటి పార్టీకి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పట్టం కట్టాలన్నారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించుకొని మన ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కేకే మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,బైరి ప్రభాకర్,మ్యాన ప్రసాద్, ఆడేపు చంద్రకళ ప్రభాకర్,నీలి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా మాజీ సర్పంచ్ మృతి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలో ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో మాజీ సర్పంచ్ మర్రి మల్లేశం ( 55) సోమ వారం మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన మల్లేశం ఆదివారం రాత్రి ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ మోత్కురావుపేట రోడ్ వైపుగా వెళ్ళుతున్నాడు. ఈ క్రమంలో ప్రాథమిక పాఠశాల సమీపంలో రైతులు ధాన్యం అరబెట్టగా వాటి పక్కన ఉన్న బండరాయిని పెట్టారు. బండరాలను తప్పించగా ట్రాక్టర్ బోల్తా కొట్టి రోడ్ పక్క కు దూసుకెళ్లి బోల్తాకొట్టింది.ఈ సం ఘటనలో మల్లేశం కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం మొదట వేములవాడ లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మల్లేశం 2004లో చందుర్తి సర్పంచ్ గా, ఆ తర్వాత చందుర్తి మండల మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా పనిచేశారు. మృతునికి భార్య రాజేశ్వరి, తల్లి బక్కవ్వ లు ఉన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న బెల్ట్ షాప్ లపై ఉక్కుపాదం

**- వేములవాడ డిఎస్పీ : నాగేంద్రచారి**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో,పట్టణాల్లో ఉన్న బెల్ట్ షాప్ ల పై దాడులు నిర్వహించి 55 కేసులల్లో 31,2,374/- రూపాయల విలువ గల 584 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందని వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి వెల్లడించారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 68 కేసులల్లో 255500 /- రూపాయల విలువ గల 417 లీటర్ల మద్యం సీజ్ చేసి ఉక్కుపాదం మోపడం జరిగిందని తెలిపారు.గ్రామాల్లో, పట్టణాల్లోని ఇండ్లలో, హోటల్లలో,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో,కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,వైన్స్ యజమానులు కూడా నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ నిర్వాహ కులకు మద్యం విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని డిఎస్పీ నాగేంద్రచారి హెచ్చరించారు.

## సిరిసిల్ల పరిశ్రమకు ఆర్డర్లు ఇచ్చేందుకు వస్త్ర వ్యాపారులు సిద్ధం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆర్డర్లు ఇచ్చేందుకు హైదరాబాదుకు చెందిన వస్త్ర వ్యాపారులు సంసిద్ధత వ్యక్తం చేశారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని శివనగర్ శివాలయం ఆవరణలో చేనేత జౌళి శాఖ అధికారులు బయ్యర్స్ సెల్లార్స్ మీట్ ఏర్పాటు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా చేనేత జోలి శాఖ అధికారులు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో హైదరాబాదుకు చెందిన వస్త్ర వ్యాపారులు పాల్గొని సిరిసిల్ల నేతన్నలకు ఆర్డర్లు ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. తమకు అవసరమైన వస్త్రాన్ని సిరిసిల్ల నేతన్నలు శాంపిల్స్ తయారు చేసి ఇస్తే దానికి అనుగుణంగా ఆర్డర్లు ఇస్తామని వారు వెల్లడించారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ హైదరాబాద్ ఉపసంచాలకులు యం. వెంకటేశం, చేనేత జౌళి శాఖ వరంగల్ ఉపసంచాలకులు వి. అశోక్ రావు, చేనేత జౌళి శాఖ రాజన్న సిరిసిల్ల జిల్లా సహాయ సంచాలకులు యం. సాగర్ లతోపాటు హైదరా బాదులోని పత్తర్ ఘాట్ చెందిన వస్త్ర వ్యాపారులు, మ్యాక్స్ సంఘాలు, ఎస్ ఎస్ ఐ యూనిట్ల ప్రతినిధులు,చేనేత మరియు జౌళి శాఖ సిబ్బంది, ఆసాములు పాల్గొన్నారు.



# మండల వైద్యాధికారికి మెమో జారీ చేసిన జిల్లా వైద్యాధికారి

## - మెమో జారీతో స.హ.చట్టం బోర్డు పట్ల నిర్లక్ష్యం వీడి పౌర సమాచార అధికారుల వివరాలు వెల్లడి









సహ చట్టం బోర్డులో అధికారుల పేర్లు మార్పు

**సూర్య జూలపల్లి**

సూర్య దినపత్రిక జిల్లా అనుబంధంలో ఆదివారం “సహ చట్టానికి అధికారి తూట్లు”అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్ సోమవారం జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిహెచ్.సంపత్ కు మెమో జారీ చేసినట్లు సూర్య దినపత్రిక మండల ప్రతినిధికి తెలిపారు.మండల వైద్యాధికారిగా విధులు చేపట్టి సంవత్సరాలు గడిచిన కూడా సమాచార హక్కు చట్టం బోర్డులో బదిలీ అయిన అధికారుల పేర్లు మార్చక నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును,సమాచార హక్కు చట్టం దరఖాస్తు చేసుకున్న పౌరులకు సరైన సమాచారం ఇవ్వకుండా తిరస్కరించిన వివరాలతో ఆదివారం సూర్య దినపత్రిలో ప్రచురితమైన కథనానికి స్పందించి వెంటనే మెమో జారీ చేసి చర్యలు తీసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్‌కు సమాచార హక్కు చట్టం కార్యకర్తలతో పాటు మండల ప్రజలు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూర్య దినపత్రికతో మాట్లాడుతూ జిల్లాలో ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా విధిగా అంకితభావంతో మండల వైద్యాధికారులు చూసుకోవాలని వైద్యశాఖ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సూర్య ఎఫెక్ట్



# రాజ్యాంగం బతకాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి.

## - మూడోసారి మోడీని గెలిపిస్తే రాజ్యాంగాన్ని మారుస్తారు - ఏనాడైనా బండి సూరమ్మ ప్రాజెక్ట్ గురించి మాట్లాడారా

## - ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్ శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**

మూడోసారి మోడీ ప్రభుత్వం వస్తే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేసి దేశ ప్రజల చేతికి చిప్ప అందిస్తాడని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.మండలంలో సోమవారం కలిగోట, అంబారీపేట, తుర్తి, ఇప్పపల్లి, పోతారం గ్రామాలలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. వచ్చే నెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను అత్యాదిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. మోడీ ప్రభుత్వం మళ్ళీ వస్తే ఎస్సి , ఎస్టి,బిసి రిజర్వేషన్లు,అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని, రాజ్యాంగం బతకాలన్న, రిజర్వేషన్లు ఉండాలన్న కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో రిజర్వేషన్ల రద్దు కోసమే 400 సీట్లలో గెలిపించాలని మోడీ వెదుకుంటున్నాడని అన్నారు. ప్రజలారా ఆలోచించి ఈ నయవంచక బిజెపిని ఓడించి మన రిజర్వేషన్ల ను కాపాడుకోవడానికి కాంగ్రెసు పార్టీ నీ గెలిపించాలని అన్నారు. పది సంవత్సరాల బిజెపి పాలన లో ప్రజలు



తిరోగమనం చెందారని పేర్కొన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తాడానికి నిదర్శనం రాజ్య సభ లో ఒక ఎంపి అడిగిన ప్రశ్నకు బదులుగా దేశంలో ఐ ఎ ఎస్,ఐ పి ఎస్ ల భర్తీ లో ఎస్సీ, ఎస్టీ, ఓ బి సి లకు 49.50 శాతం ఉద్యోగాలు రావల్సి ఉండగా కేవలం 27శాతం దక్కినట్లు తేలిందని అన్నారు. దేశంలో ఎస్సీ,ఎస్టీ బీసీ ల జనాభా దామాషా ప్రకారం జనాభా లెక్కలు జరిపి రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ పాదయాత్రలో చెప్పారని గుర్తు చేశారు. త్రేతా యుగం నుండి కొలుస్తున్న రాముడికి మొన్న స్థాపించిన బీజేపీకి ఏమి సంబంధమని ప్రశ్నించారు. బిజెపి రాముడి అక్షింతలతో రాజకీయం చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతారని అన్నారు. అది సాధ్యం కాదని హరీష్ రావు అనే మాటలను చూస్తే రైతులకు రుణమాఫీ కాకుండా చూస్తున్నారని అన్నారు.గత ఐదు సంవత్సరాలుగా బండి సంజయ్ ఏనాడైనా కలిగోట సూరమ్మ చెరువును రిజర్వాయర్ గా మార్చాలని ఆందోళన కానీ ధర్నా చేశారా అని ప్రశ్నించారు. గతంలో సూరమ్మ ప్రాజెక్ట్ కోసం అనేక రకాల ధర్నాలు, రాస్తారోకోలు చేశామని తెలిపారు. దేశంలో మొదటి విడత ఎన్నికల్లో కాంగ్రెసు కూటమి దే పై చేయి అని తేలడం తో ప్రధాని హోదాని మరచి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. మోడీ ప్రజల ఖాతా లో రూ: 15లక్షలు వేస్తామని, జిఎస్టీ పేరిట ప్రజలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. బడుగు బలహీనవర్గాల పార్టీ కాంగ్రెసు పార్టీ అని , ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెసు పార్టీ రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట్ల అంజయ్య,అజీమ్, చెదలు సత్యనారాయణ, నాగరాజు, కల్లేడ గంగాధర్, వేలిచాల సత్యనారాయణ, వెగ్యరాపు శ్రీహరి, గోపిడి ధనంజయ, గడీల గంగప్రాసాద్, నరేష్ చారీ, జవ్వాజి చౌదరి, రవీ, ఆది రెడ్డీ, పులి హారి ప్రసాద్, సిరికొండ రాములు ఉన్నారు.

# రూ 5000 లంచం తీసుకుంటు ఏసిబి కి చిక్కిన హెడ్ కానిస్టేబుల్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల సబ్ డివిజనల్ లో నాన్ బెయిలెబుల్ వారెంట్ డ్యూటీ చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ సామల్ల మనోహర్ సోమవారం రూ 5000 లంచం తీసుకుంటూ ఏసిబికి చిక్కాడు. ఏసిబి డిఎస్పీ రమణ మూర్తి తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల రూరల్ మండలం పెరకపల్లి గ్రామానికి చెందిన బాలే తిరుపతి అనే వ్యక్తి దుబాయి లో ఉండగా, గతం లో ఉన్న ఓ కేసు విషయం లో డబ్బులు డిమాండ్ చేయడంతో ఆతని బంధువుల నుండి 5 వేలు ఫోన్ పే ద్వారా తీసుకున్నాడు. మరో రూ. 5 వేలు నగదు లంచం కావాలని వేదించడంతో బాధితుని బంధువు కట్కం గంగాధర్ కు విషయాన్ని వివరించాడు. గంగాధర్ ఏ సి బి ని ఆశ్రయించగా వారి సూచన మేరకు సోమవారం రూ 5000 డబ్బులు ఇస్తుండగా ఏ సి బి అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకుని మంగళవారం కోర్టులో ప్రవేశపెడతామని డిఎస్పీ తెలిపారు. ఈ దాడిలో సి ఐలు కృష్ణ కుమార్, తిరుపతి పాల్గొన్నారు.







# దేశ రక్షణ మోడీ తోనే సాధ్యం

## - నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి అరవింద్

**సూర్య బీర్పూర్**

దేశ రక్షణ మోడీ తోనె సాధ్యమని బిజెపి నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీర్పూర్ మండల్ తుంగూరు గ్రామంలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ సోమవారం ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, ఇండియన్ పీపుల్స్ పోరం యు ఏ ఈ అధ్యక్షులు జితేందర్ వైద్య, బీర్పూర్ మండల జడ్పిటిసి పాత పద్మ రమేష్, బీర్పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి, రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, బీర్పూర్ మాజీ సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పా రమేష్, కోమన్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీపతి రమేష్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల మార్కండేయ, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మహేష్ యాదవ్ జిల్లా పదాధికారులు మండల పదాధికారులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో వ్యవసాయానికి కరెంటు సరఫరా చేయడం చేతనైతా లేదు

## - బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య హుజురాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో వ్యవసాయానికి కరెంటు సరఫరా చేయడం చేతనైతా లేదనీ బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.హుజురాబాద్ మండలం కందుగుల, కనుగుల గిద్ద గ్రామాల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, జడ్పీటీసి బక్కిరెడ్డితో కలిసి రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక బద్రాద్రి, యాదాద్రి పవర్ స్టేషన్ల నిర్మాణం చేసి వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇచ్చాం తెలంగాణ రాక ముందు 7778 మెగావాట్ల విద్యుత్ సరఫరా అయ్యేది..కేసీఆర్ సీఎం అయ్యాక 26000ల మెగావాట్ల విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుంది.పదేళ్ళలో విద్యుత్ సమస్య తలెత్తకుండా కేసీఆర్ వ్యవసాయానికి కరెంటు ఇప్పించారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ వాళు ళ పార్లమెంట్ లో ఎందుకు బీఆర్ఎస్ ఎంపీలు ఉండాలి అంటున్నారు...తెలంగాణ సమస్యలపై కొట్లాడటానికి బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలి. కేసీఆర్ సారధ్యంలో 14 ఏళ్లు కోట్లాడి తెలంగాణ తెచ్చాం... కృష్ణ, గోదావరి నదులపై ప్రాజెక్టు లు కట్టి కోటి ఎకరాలకు సాగు నీళ్లు ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్ ది అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఎత్తిపోస్తే కరెంటు బిల్లు వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి,, డిప్యూటీ భట్టి విక్రమార్క అంటున్నారు.వాళ్లకు చేతగాకనే గిసొంటి వ్యాఖ్యలు చేస్తున్నారు.కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ఐదేళ్లలో బుడ్డ పైసా పని చెయలేదు.నేను 2014 నుంచి 2019 వరకు ఎంపీ గా ఉన్నప్పుడు కరీంనగర్ నుంచి వరంగల్ వరకు జాతీయ రహదారి మంజూరు చేయించడం జరిగింది.బండి సంజయ్ మోడీ పేరు చెప్పి రాజకీయం చేశాడు...ఇప్పుడు దేవుడి పేరు చెప్పి మళ్లీ రాజకీయం చేస్తున్నాడనీ అన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కే మా మాదిగల మద్దతు

**- మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ**

**సూర్య మంథని**




బిజెపి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని మాయ మాటలు చెప్పి, దళితులను మోసం చేసిందని అందుకే కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కే మా మద్దతు అని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ, నియోజకవర్గ ముఖ్య నాయకులు తోకల మల్లేష్ మాదిగ, మంథని కర్ణ కృష్ణ మాదిగలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో మాదిగ హక్కుల దండోర నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మాదిగలకు వర్గీకరణ చేస్తానని మోసం చేసిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మాదిగలు, మాదిగల ఉపకులాల మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పిలుపు మేరకు మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు ముక్తకంఠంతో పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు హయాంలో దళితుల అభివృద్ధి జరిగిందని వారు తెలిపారు. ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ, తండ్రి వివేక్ వెంకటస్వామి, వంశీకృష్ణ తాత వెంకటస్వామి దళితుల అభివృద్ధి కోసం పాటు పడ్డారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయం అయిందని వారు ధీమా వ్యక్తం చేశారు. బిజెపి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వర్గీకరణ చేస్తామని వారు పేర్కొంటున్నారని, గతంలో 2014 లోనే 100 రోజుల్లో వర్గీకరణ చేసి చూపుతామని మోసం చేశారని వారు ఎద్దేవా చేశారు. మాదిగలను ఓట్లు అడిగే హక్కు బిజెపికి లేదని వారు తీవ్రంగా విమర్శించారు. 400 సీట్లు పార్లమెంట్ ఎన్నికల్లో సాధిస్తే రిజర్వేషన్లను ఎత్తివేస్తామని బిజెపి నాయకులు పేర్కొనడం ఎంత వరకు సమంజసమని వారు తీవ్రంగా మండి పడ్డారు. గడ్డం వంశీకృష్ణ గెలుపు కొరకై ప్రతి దళిత నాయకులు పనిచేయాలని వారు పిలుపు నిచ్చారు. గడ్డం వంశీకృష్ణ ఎంపీగా గెలిచాక మాదిగల కోసం మాదిగ భవన్ నిర్మిస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవరికి సీటు కేటాయించిన వారికి మద్దతు తెలిపి దళిత హక్కులను సాధించుకుంటా మని వారు పేర్కొన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దళితులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వారు పిలుపు నిచ్చారు. నేటి నుండి ఇంటింటికి ప్రచారం ప్రారం భం చేస్తామని వారు తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్ మాదిగ, జిల్లా కన్వీనర్ కండె కుమారస్వామి, నాయకులు కాసిపేట సాంబయ్య, రొడ్డ లింగయ్య, గాడెపు బానేష్, రొడ్డ రాజేశ్వర రావు, జాడి జంపన్న, రేగుంట లింగయ్య, కాసిపేట ప్రశాంత్, గాడెపు మనోజ్ లు పాల్గొన్నారు.



## కరీంనగర్ ఎంపీ గా బండి సంజయ్ గెలుపుకు కృషి చేయాలి

**- భాజపా శ్రేణుల పిలుపు**

**సూర్య, వేములవాడ**

భారతీయ జనతా పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని, మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలని బిజెపి వేములవాడ రూరల్ మండలంలోని గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు అధ్యక్షులు జక్కుల తిరుపతి, ఎంపీపీ బండ మల్లేశం సోమవారం బిజెపి కార్యకర్తలతో కలిసి వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రపంచ దేశాల్లో భారత్ ని అగ్రగామిగా చూపే సత్తా నరేంద్ర మోడీకి ఉందని, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం బండి సంజయ్ గెలిచాకే అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్నారని, మరోసారి వారిద్దరినీ భారీ మెజార్టీతో గెలిపించాలని భాజపా శ్రేణులు పిలుపునిచ్చారు.



## గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి ఆధ్వర్యంలో స్థానిక మూడో వార్డులో సోమవారం రోజున పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రతి గడపగడపకు వెళ్లి ప్రచారం చేశారు.జిందం కళ మాట్లాడుతూ వినోద్ కుమార్ కరీంనగర్ ఎంపీగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధిని,తెలంగాణ హక్కుల సాధనకై చేసిన కృషిని ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు మెర్గు శేఖర్,శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం మాజీ ధర్మకర్త దూస ఈశ్వరి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దూస రాజేశం,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మోడీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేసింది..

**- చీటీ ఉమేష్ రావు**

**సూర్య సిరిసిల్ల టౌన్**

బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేసిందని ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొడుతుందని రానున్న ఎన్నికల్లో ఆ పార్టీని భూస్థాపితం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చీటీ ఉమేష్ రావు అన్నారు.ఈరోజు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమేష్ రావు మాట్లాడుతూ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచార నిర్వహిస్తామని దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే ఐదు న్యాయమైన గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు.ముఖ్యంగా మహిళలకు అన్ని రంగాలలో 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేసిందని ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొడుతోందని అన్నారు.దేశ భద్రత, సమగ్రత కాపాడేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఉమేష్ రావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిజెపి మైండ్ గేమ్ ఆడుతుందని కులాలను మతాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు.బండి సంజయ్ కార్పొరేటర్ కు ఎక్కువ ఎంపీ కి తక్కువ అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావును ఎంపిక చేస్తే బిజెపి బిఆర్ఎస్ పార్టీలు బింబెలెత్తిపోతున్నాయన్నారు.ఒక రాజకీయ చరిత్ర కలిగిన వెలిచాల రాజేందర్ రావు పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు ఖాయం అయిందని ఉమేష్ రావు జోష్యం చెప్పారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సంగీతం శ్రీనాథ,ఎడుమల భూపాల్ రెడ్డి,సంఘం శ్రీనివాస్, వంగ కిరణ్,గంగాధర్,మహిపాల్,అబ్బురాజు, దండు మల్లికార్జున్,సంతోష్, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ లో పట్టణ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ పిసిసి నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్,గడ్డం నరసయ్య,మ్యాన ప్రసాద్,యెల్ల లక్ష్మీనారాయణ,నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్,మడుపు శ్రీదేవి పాల్గొన్నారు.



## వస్త్ర పరిశ్రమపై జిఎస్టి కాంగ్రెస్ పుణ్యమే

**- నాగుల శ్రీనివాస్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే వస్త్ర పరిశ్రమపై జిఎస్టి విధించాలని నిర్ణయించిందని, బిజెపి ప్రభుత్వం వచ్చాక అమలు చేసిందని ఈ విషయం తెలియని పొన్నం ప్రభాకర్ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అన్నారు.ఈరోజు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ జీఎస్టీ పై మాట్లాడే అర్హత మంత్రి పొన్నం ప్రభాకర్ కు లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాల్లో ఉన్నప్పుడే జీఎస్టీని తీసుకువచ్చిందని ఈ విషయం తెలియని పొన్నం ప్రభాకర్ బిజెపి పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బట్టలపై వేస్తున్న జీఎస్టీని రద్దు చేస్తున్నట్లు కేంద్ర కౌన్సిల్ కు పంపించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్,గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే సిరిసిల్లలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని వారందరిని ఆదుకోని తక్షణమే 250 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇంకొకసారి పొన్నం ప్రభాకర్ బండి సంజయ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు కైలాష్,కొండ నరేష్, ఎనుగంటి నరేష్, పత్తిపాక సురేష్,ఉపాధ్యక్షులు గాజుల సదానందం,పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుంకరి బాలకిషన్, పట్టణ కోశాధికారి చొప్పదండి శ్రీనివాస్,మహేశుని అనిల్,అంకారపు రాజు,గుడ్ల సురేష్,అనిల్,రాజు, పోసెట్టి,శేఖర్, బాలసాని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న గోశాలకు వరిగడ్డి వితరణ చేసిన దాతలు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గోశాలకు సోమవారం వరిగడ్డిని దాతలు వితరణ చేయడం జరిగిందని ఆలయ అధికారులు తెలిపారు. దాతల వివరాలు : మహేందర్ రెడ్డి (దత్తపేట-500 కిలోలు), ఎం. వెంకటేష్ (పెద్దూరు-1క్వింటాల్), బండారి గంగాధర్ (దమ్మక్కపేట-1 క్వింటాల్),పొన్నం రాజేశం (దత్తరాజుపల్లి-1క్వింటాలు 800 కిలోలు),రాజయ్య వట్టిచెర్ల(1క్వింటాల్,200 కిలోలు)రిషిక్ (నందగిరి 1-క్వింటాల్) దాతలు గోశాలకు వరిగడ్డిని వితరణ చేశారని, స్వామివారి గోశాలలకు వరిగడ్డి దానం చేసే భక్తులు,రైతులు నాంపల్లి గుట్ట కింద ఉన్న 3 వ గోశాలకు వరిగడ్డిని తీసుకురావాలని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.



## ఉపాధి హామీ కూలీలను కలిసినా బిఆర్ఎస్ నాయకులు

**సూర్య ఎండపల్లి**

మండలం అంబారిపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కొప్పుల ఈశ్వర్ గతంలో చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ. భారాస పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం గురించి ఇచ్చిన హామీలను తీర్చడంలో విఫలం చెందారని.రానున్న ఎన్నికల్లో అందరూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కొప్పులఈశ్వర్ ని గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కోరారు. కార్యక్రమంలో రాజారాంపల్లి ఎంపీటీసీ గాజుల మల్లేశం,మేకల రాజేశం,దుర్గం కృష్ణ ఇప్పల రాజు,ఆర్లెల్లి బాబారాజు,అరెల్లి మహేష్,అల్లంల పద్మ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యత గల వరి దాన్యం కొనుగోలు చేయాలి

**- అదనపు కలెక్టర్ రాంబాబు**

**సూర్య జగిత్యాల**



నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జగిత్యాల అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. సోమవారం జగిత్యాల రూరల్ మండలం తాటి పల్లి ,చల్ గల్ వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరి నీ కొనుగోలు చేయాలని కేంద్రం ఇంఛార్జి లను ఆదేశించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆయన వెంట డి టి సి ఎస్ వర ప్రసాద్ ఉన్నారు.

# త్వరలోనే సింగరేణి కార్మికులకు సొంత ఇల్లు

## -కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు కార్మికుడే బాస్

## -రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కార్మికుడి సొంత ఇంటి కల త్వరలోనే నెరవేరబోతోందని, మొదటగా రామగుండం ప్రాంతం నుండే సొంత ఇంటి కలను ప్రారంభించుకోవడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి సింగరేణి సంస్థకు చెందిన జిడికె-5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ కార్మికులను కలిసి పని స్థలాల్లో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ దఫాల్లో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులు విజ్ఞతతో ఆలోచించాలని కోరారు. పెద్దపల్లి ఎంపీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దివంగత నేత కాకా వెంకటస్వామి మనవడు గడ్డం వంశీకృష్ణ ను ఆదరించి మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సహకారంతో మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో సింగరేణి కార్మికులకు సంబంధించిన హక్కుల సాధన, సదుపాయాల కల్పనకు పూర్తిస్థాయిలో కృషి



చేయడం జరుగుతుందని వివరించారు. సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు కొత్త బొగ్గు బావులు తీసుకువచ్చేందుకు తమ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాత సింగరేణి కార్మికుడి సంస్థకు బాస్ మాదిరిగా ఉంటారని అన్నారు. కార్మికులకు ప్రమాద బీమా ఒక కోటి రూపాయలు అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని, రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డం వంశీకృష్ణను గెలిపించుకోవాలని కోరారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండు తోడు దొంగలని, ఇటీవల జరిగిన ఎన్నికలలో రావణాసుర వద వలె ఎంత అంతమొందించిన మళ్లీ పుట్టుకు వచ్చినట్లు ఎంపీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని వారికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.

సింగరేణి బొగ్గు గనులు ప్రైవేటు పరం కావడానికి ముఖ్య కారణం బిజెపి పార్టీని, ఇందుకు బీఆర్ఎస్ పార్టీ సహకరించిందని, రాబోయే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను బొంద పెట్టాలని రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిన లోడింగ్, అన్ లోడింగ్ కార్మికులు

ఇక్కడి సింగరేణి సంస్థకు చెందిన జిడికె-5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ పరిధిలో పనిచేస్తున్న లోడింగ్, అన్ లోడింగ్ కార్మికులు సోమవారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గురియాల మధు, గండు తిరుపతి, ఉప్పు కుమార్, మార్కం నరసయ్య, డప్పు మల్లేష్, సంజు, రమేష్, శ్రీకాంత్, రవి, ఓదెలు, శ్రీనివాస్, సమ్మిరెడ్డి, బాలాజీ, సాంబయ్య, ఎన్.రమేష్, గొల్లపల్లి లింగమూర్తి, ఒడ్డు ఓదెలు, కొల్లు రాయనర్స్, భూమ రెడ్డి, కలవల శ్రీనివాస్, తోట రమేష్, సంపత్, రవి, రాయమల్లు, బైరెడ్డి సమ్మిరెడ్డి, జనగామ రాజనర్సు తో పాటు మొత్తం 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి...

### - మంత్రి పొన్నం

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి జరగాలంటే కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య పడుతుందని,ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన వెలిచాల రాజేందర్ రావు ను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ఐదు సంవత్సరాలలో కరీంనగర్ కు బండి సంజయ్ చేసింది ఏమి లేదని విమర్శించారు.దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.10 సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్,బిజెపి పార్టీలది అవినీతి తప్ప ఏం లేదని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు అయిపోగానే రుణమాఫీ కూడా చేస్తామని సందర్భంగా తెలిపారు.మూడు సంవత్సరాలలో కరీంనగర్ పరిధిలో రైల్వే లైన్ పూర్తి చేస్తామని, పూర్తి చేయకుంటే రాజీనామా చేస్తానని ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ,కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ, మండల అధ్యక్షుడు జె ప్రవీణ్, జెడ్పిటిసి పూర్మాని మంజుల రామలింగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిచలించిన ఆర్ డి ఓ గంగయ్య.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం ఏ ఆర్ ఓ, ఆర్డీవో గంగయ్య పరిచరించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు ఆర్డీవో గంగయ్య మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి పని చేయాలని ఉల్లంఘించిన వారిపై భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ స్లిప్పులను ఓటర్లందరికి పంపిణీ జరిగేలా చూడాలన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పూర్తి నిరంతర తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులను పరిశీలించుకోవాలన్నారు. మహిళలు, దివ్యాంగులు, యువత కోసం మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట అధికారులు స్థానిక తహసిల్దార్ జాహెద్ పాషా, ఎంపీ ఓ గోవర్ధన్, ఆర్ఐ ఉదయశ్రీ, బి ఎల్ వో లు, సిబ్బంది తదితరులున్నారు.

## వృద్ధ దంపతుల పట్ల ట్రస్ట్ సభ్యుల ఉదారత

### - ప్రతిరోజూ వృద్ధుల నివాసానికి ఆహార ప్యాకెట్లు అందజేత

### - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేముల వాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సామాజిక సేవా కార్యక్రమా లలో భాగంగా ఓ వృద్ధ దంపతుల పట్ల మరో ముందడుగు వేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ట్రస్ట్ సభ్యుల ు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి : జగిత్యాల జిల్లా, కొండాపూర్ గ్రామానికి చెందిన ఘపూర్ షా- ఖాసీమ్ బీ అనే ముస్లిం వృద్ధ దంపతులు గత 30 సంవత్సరాల నుండి వేములవాడలో యాచకవృత్తి ద్వారా జీవనం సాగిస్తున్నారని చుట్టుపక్కల వారు తెలియజేశారని, వీరు స్థానిక ఆర్.ఆర్. వాటర్ ప్లాంట్ వెనుక వైపు గల సందులో చిన్న రేకుల షెడ్డులో కిరాయికి ఉంటున్నారని,వీరికి ఉండడానికి ఇల్లు లేదని, వృద్ధాప్య ఫించన్ కూడా రావడం లేదని,స్థానిక శాసనసభ ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వం పక్షాన తరపున ఆదుకుంటామని అన్నారని వృద్ధ దంపతులు తెలియజేశారన్నారు. గత మూడు నాలుగు రోజుల నుంచి ఆహార ప్యాకెట్లను వృద్ధ దంపతులకు దాతల సహకారంతో అందిస్తున్న ఆహారాన్ని వారికి అందజేయడం జరిగిందని, ఇక నుండి ప్రతీరోజూ వారికి ఆహారం అందజేయడం జరుగుతుందని,పట్టణ పరిసరాల్లో ఎవరైనా అనాథ వృద్ధులు ఉంటే ట్రస్టుకు సమాచారం అందిస్తే వారికి కూడా ప్రతీరోజు ఆహారం అందజేయడం జరుగుతుందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.

## సింగరేణిలో ఉద్యోగాల దరఖాస్తు తేదీల్లో మార్పు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో 327 పోస్టులకు గత నెలలో నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. ఏడు కేటగిరీల్లో భర్తీ చేయనున్న ఈ ఉద్యోగాలకు తొలుత ఏప్రిల్-15 వ తేదీ నుంచి మే-04 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్న అధికారులు ఆ తేదీల్లో మార్పు చేశారు. వివిధ కారణాల వల్ల ఈ ప్రక్రియను వాయిదా వేసినట్లు వెల్లడించారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం.. ఈ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు మే-15వ తేదీన మధ్యాహ్నం 12.00 గంటల నుంచి జూన్-04 వ తేదీ సాయంత్రం 5.00 గంటల వరకు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు సింగరేణి వెబ్‌సైట్‌లో తెలుసు కోవచ్చు.

**భర్తీ చేయనున్న పోస్టులివే..**

ఎగ్జిక్యూటివ్ కేటగిరీలో.. మేనేజ్‌మెంట్ ట్రైనీఈఅండ్ ఎం ఈ2 గ్రేడ్- 42, మేనేజ్ మెంట్ ట్రైనీ(సిస్టమ్స్) ఈ2 గ్రేడ్- 7.నాన్ ఎగ్జిక్యూటివ్ కేటగిరీలో.. జూనియర్ మైనింగ్ ఇంజినీరు టీఅం డ్ఎస్ గ్రేడ్ సీ- 100, అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రైనీ(మెకానికల్) టీఅండ్ ఎస్ గ్రేడ్ సీ- 9, అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రైనీ(ఎలక్ట్రికల్) టీ అండ్ ఎస్ గ్రేడ్ సీ- 24, ఫిట్టర్ ట్రైనీ కేటగిరీ-1- 47, ఎలక్ట్రీషియన్ ట్రైనీ కేటగి రీ-1- 98 చొప్పున భర్తీ చేయనున్నారు. అభ్యర్థుల వయస్సు 30 ఏళ్లు మించరాదు. ఎస్సీ ఎస్టీ,బీసీ,దివ్యాంగులైన అభ్యర్థులకు ఐదేళ్ల పాటు వయో సడలింపు ఉంటుంది.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గుర్తు తెలియని రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం పెద్దపల్లి మంథని రైల్వే బ్రిడ్జి వద్ద చోటుచేసుకుంది. పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన ఎండి జహిరుద్దీన్( 54)లారి డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. సోమవారం సాయంత్రం గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు మృతుడికి భార్య కుమారుడు కూతురు ఉన్నారు.

## తనిఖీ చేసిన నగదు లో కోటి 6 లక్షలకు పైగా విడుదల

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 15 లక్షల 91 వేల 792 రూపాయలను జప్తు చేసి, వీటిలో కోటి 6 లక్షల 85 వేల 42 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ సోమవారం తెలిపారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 14 లక్షల 33 వేల 550 రూపాయలు సీజ్ చేయగా ఆధారాలను పరిశీలించి 5 లక్షల 83 వేల 800 రూపాయలను విడుదల చేశామని, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 6 లక్షల 81 వేల 830 రూపాయలు పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 10 లక్షల 5 వేల 500 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి పూర్తి స్థాయిలో సీజ్ చేసిన సొమ్ము విడుదల చేశామని అన్నారు . ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 25 లక్షల 66 వేల 710 రూపాయలు నగదు, 28 వేల 600 రూపాయల విలువ గల 80 చీరలు సీజ్ చేయగా, సరైన ఆధారాలు పరిశీలించి 25 లక్షల 9 వేల 710 రూపాయలు, 80 చీరలను విడుదల చేశామని తెలిపారు. చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 లక్షల 49 వేల 200 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 40 లక్షల 96 వేల 772 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 12 లక్షల 58 వేల 230 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలు పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదు కోటి 15 లక్షల 91 వేల 792 రూపాయలలో సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 6 లక్షల 85 వేల 42 రూపాయలను విడుదల చేసినట్లు, సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 9 లక్షల 6 వేల 754 రూపాయలు విడుదల చేయలేదని ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

## కొత్తపేట గ్రామ బిజెపి అధ్యక్షునిగా రంజిత్

**సూర్య,రాయికల్**

మండలంలోని కొత్తపేట గ్రామ నూతన గ్రామ (బూత్ )అధ్యక్షునిగా తునికి రంజిత్ ను నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం గ్రామంలో కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జి ఆకుల మహేష్, నాయకులు రంజిత్ కుమార్,రాజేష్,మందుల నాగరాజు,నరేష్,రవి, మల్లయ్య పాల్గొన్నారు.